SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 330. | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | సోమవారం 02-02-2026

### ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం... ఇది

# ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్

**రవాణా, టెక్నాలజీ రంగాలకు పెద్దపీట**

**పర్యాటకం, వ్యవసాయ రంగాలకు ఊతం**

**జగన్ హయాంలో నల్లచట్టం తెచ్చారు: సీఎం చంద్రబాబు**

**2047 నాటి వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ ఉంది**

**ఎక్కువ తింటే నష్టమే..**

**ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం**

హైస్పీడ్ రైల్ కారిడార్లు, డేటా సెంటర్ల ఏర్పాటు రాష్ట్రానికి మేలు చేస్తుందని వెల్లడి

టెక్నాలజీ, పరిశ్రమలు, పర్యాటక రంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత లభించిందన్న సీఎం

రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు కేంద్ర బడ్జెట్ సహకరించేలా ఉందని హర్షం

2047 నాటి వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ప్రశంస

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు.

ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

కుప్పంలో ఆయన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ బడ్జెట్ మరింత ఊతమిస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. మిగతా 2లో

# ఏప్రిల్ 1 నుండి కొత్త ఆదాయపు పన్ను చట్టం అమలు

ఆదాయపు పన్ను: బడ్జెట్‌లో పన్ను చెల్లింపుదారులకు ఊరట;

మోటారు ప్రమాద పరిహారం వడ్డీకి పూర్తి పన్ను మినహాయింపు

ఈ వడ్డీపై టీడీఎస్ కూడా రద్దు చేస్తున్నట్టు వెల్లడి

కేంద్ర బడ్జెట్ 2026-27లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన

రోడ్డు ప్రమాద బాధితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించే లక్ష్యం




కేంద్ర బడ్జెట్ 2026 ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని, 2047 నాటికి 'వికసిత్ భారత్', ఆత్మ నిర్భరత సాధించడానికి ఇది బలమైన పునాది వేస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. ఈ ఏడాది రక్షణ రంగానికి రికార్డు స్థాయిలో ?7.85 లక్షల కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' సాధించిన చారిత్రాత్మక విజయం తర్వాత, దేశ రక్షణ వ్యవస్థను మరింత మిగతా 2లో

# నన్ను చంపాలని చూస్తున్నారు!



- ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి.
- తన నివాసంపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
- దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు కేవలం చోద్యం చూస్తూ నిలబడ్డారని ఆయన మండిపడ్డారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. తన నివాసంపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దాడి జరుగుతున్న మిగతా 2లో

### కేవలం రాజకీయ దురుద్దేశంతోనే

# చంద్రబాబు ఈ ఆరోపణలు చేశారు

**'చంద్రబాబు చేసింది మహాపాపం'**

తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలని, సీబీఐ ఛార్జిషీట్ ద్వారా ఈ విషయం వెల్లడైందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు

దేశంలోనే ప్రతిష్టాత్మకమైన లేబొరేటరీల సాక్షిగా ఈ విషయం తేట తెల్లమైందన్న ఆయన... కేవలం రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబు ఈ ఆరోపణలు చేశారని మండిపడ్డారు.



తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలని, సీబీఐ ఛార్జిషీట్ ద్వారా ఈ విషయం వెల్లడైందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన లేబొరేటరీల సాక్షిగా ఈ విషయం తేట తెల్లమైందన్న మిగతా 2లో

### ఏపీకి క్రిటికల్ మినరల్ కారిడార్,

# హైస్పీడ్ రైలు వంటివి లబ్ధి చేకూరుస్తాయి

**కొత్త లక్ష్యంతో ముందుకు సాగుతాం**

రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ కేటాయింపులు : మంత్రి నారా లోకేష్

కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించిన మంత్రి నారా లోకేశ్

భారత్ ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ప్రశంస

పెట్టుబడులను ఆకర్షించి, ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడి



దేశం వేగవంతమైన అభివృద్ధి, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా సమతుల్యంగా కేంద్రబడ్జెట్ ను రూపొందించినందుకు ఏపీ మంత్రి నారా లోకేష్‌వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ మిగతా 2లో

# 2047 మిషన్ లక్ష్యాల మేరకు బడ్జెట్ ప్రవేశపెట్టాం



- త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ధీమా
- 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బడ్జెట్ ఉందన్న ప్రధాని

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ బడ్జెట్‌ను 'అద్భుత అవకాశాల రహదారి'గా అభివర్ణించారు. మిగతా 2లో


# సౌదీ, ఇజ్రాయెల్‌లకు అమెరికా ఆయుధాలు



ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలకు భారీగా ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధమైంది.

ఇజ్రాయెల్‌కు 667 కోట్ల డాలర్లు, సౌదీకి 900 కోట్ల డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధాలను పెద్ద మొత్తంలో విక్రయించేందుకు ట్రంప్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలకు భారీగా ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధమైంది. ఇజ్రాయెల్‌కు 667 కోట్ల డాలర్లు, సౌదీకి 900 కోట్ల డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధాలను పెద్ద మొత్తంలో మిగతా 2లో



# "పీవోకే" అధ్యక్షుడి మృతి

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ అధ్యక్షుడు సుల్తాన్ మహమ్మద్ చౌదరి కన్నుమూశారు.

అనారోగ్య కారణాలతో ఇస్లామాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మరణించినట్లు పాకిస్థాన్ ప్రకటించింది.

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ అధ్యక్షుడు సుల్తాన్ మహమ్మద్ చౌదరి కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ఇస్లామాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మరణించినట్లు పాకిస్థాన్ ప్రకటించింది. పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నాయకుడిగా ఉన్న సుల్తాన్ మహమ్మద్ చౌదరి మిగతా 2లో

### గతంలో అంబటి రాంబాబు గారు అనే దాన్ని...

## ఇప్పుడు ఆ పదానికి అర్హుడు కాదు



- చంద్రబాబుపై వ్యాఖ్యలు.. అంబటిపై కేసు పెడతామని హెచ్చరించిన హోంమంత్రి అనిత
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు అంబటి ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- కల్తీ నెయ్యి స్కామ్ నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్న అనిత

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు మిగతా 2లో

విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది

అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్

జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ

చంద్రబాబు, లోకేష్ పాలనను రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారని విమర్శ

బీసీ మహిళా మేయర్‌ను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం

మీ దుర్మార్గాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలు, దాడులు చేస్తారా? అని చంద్రబాబు నాయుడిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఫైర్ అయ్యారు.

మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ దాడి ఘటనపై ఆయన స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అడ్డుపెట్టుకుని మీరు చేసిన కుట్ర విఫలం కావడంతో భంగపడి మా వారిపై దాడులు చేస్తారా? అని ఆరోపించారు.

### లడ్డూ వివాదం.. నిజాలు బయటకు వస్తే తట్టుకోలేక

# హింసకు దిగుతారా?

**చంద్రబాబు ఆదేశాలతోనే ఇంటిపై దాడి**

**గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలి**

**మీ గూండాలతో చంపాలని చూస్తారా?**

**తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అడ్డుపెట్టుకుని దాడులు చేస్తారా?**

మీ దుర్మార్గాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలు, దాడులు చేస్తారా? అని చంద్రబాబు నాయుడిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఫైర్ అయ్యారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ మిగతా 2లో



# వెయ్యిమందితో అంబటిపై మర్డర్ అటెంప్ట్



- 'చంద్రబాబువి ఎప్పుడూ హత్యా రాజకీయాలే
- నన్ను తిట్టిన వారినే.. నేనూ తిట్టిన
- వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటివద్ద నెలకొన్ని ఉద్రిక్త పరిస్థితులపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు.

వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటివద్ద నెలకొన్ని ఉద్రిక్త పరిస్థితులపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? అని ప్రశ్నించారు. మిగతా 2లో

# ఏఎస్ పేట జడ్పీహెచ్ఎస్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, ఫిబ్రవరి 01,(సీమకిరణం న్యూస్) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏఎస్ పేట నందు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. 1985 86 సం: 10వ తరగతి విద్యార్థుల బ్యాచ్ ఈ కలయిక లో పాల్గొన్నారు. 40 సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఈ బ్యాచ్ ఆనందానికి అవధులు లేవు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులైన సైన్స్ మాస్టర్ దేవ సహాయం, సోషల్ మాస్టర్ శర్మ, తెలుగు ఉపాధ్యాయురాలు బుజ్జమ్మ,పాల్గొని వారి అనుభవాలు సూచనలు విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు. విద్యార్థులు ఆనాటి పూర్వజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు పలకరించుకున్నారు. చల్లా సుధాకర్ రెడ్డి , ఎస్.కె కరిముల్లా, జయశ్రీ , జ్యోతి అనే విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరైన గురువులకు మరియు విద్యార్థులందరికీ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థులైన నారే చౌడేశ్వరావు,చల్లా హరికృష్ణ రెడ్డి పాల్గొని ముందుండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం ఎవరి జీవితాల్లో వాళ్ళు నిమగ్నమై ఉన్న తరుణంలో ఈ విధంగా ఆత్మీయ కలక ఏర్పాటు చేసుకొని ఒకే చోట 40 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు పూర్వ విద్యార్థులు తమ ఆనంద జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

# 2025--26లో కాంతారెడ్డి మైన్స్‌కు ప్రథమ బహుమతి


జిల్లా గనుల రంగానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన కాంతారెడ్డి మైన్స్

మైన్స్ ఎన్విరాన్మెంట్ కన్సర్వేషన్ వీక్ (పబ్లిసిటీ అండ్ ప్రోపగండ) 2025--26లో

కాంతారెడ్డి మైన్స్‌కు ప్రథమ బహుమతి

మొదటి బహుమతిని అందుకుంటున్న మానవ పాటి సుధీర్ రెడ్డి







**వెల్దుర్తి, ఫిబ్రవరి 01, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని బోయినపల్లిలో గత సంవత్సరం డిసెంబర్ 12వ తేదీన నిర్వహించిన గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో భాగంగా మైన్స్ ఎన్విరాన్మెంట్ కన్సర్వేషన్ వీక్--2025--26 సంవత్సరానికి గాను విజయవాడ రీజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వెల్దుర్తి మండల పరిధిలోని బోయినపల్లి కాంతారెడ్డి మైన్స్ కు ప్రతిష్టాత్మకమైన మొదటి బహుమతి లభించింది. ఈ బహుమతిని ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (×దీవీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంతారెడ్డి మైన్స్ తరఫున మానవ పాటి సుధీర్ రెడ్డి స్వీకరించారు. పర్యావరణ పరిరక్షణ, ఖనిజ వనరుల సుస్థిర వినియోగం, గనుల నిర్వహణలో ఉత్తమ ప్రమాణాలు పాటించినందుకు ఈ అవార్డు లభించడం విశేషమని నిర్వాహకులు తెలిపారు. మన కర్నూలు జిల్లాలోనే ఉన్న కాంతారెడ్డి మైన్స్‌కు ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఇది జిల్లా గనుల రంగానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని స్థానికులు ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తూ, గనుల రంగంలో ఆదర్శంగా నిలుస్తున్న కాంతారెడ్డి మైన్స్‌కు ఈ అవార్డు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడుతూ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# యనమదలలో నేడు మంత్రి గొట్టిపాటి-ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రారంభోత్సవాలు

రూ. 6 కోట్లకుపైగా పనుల ప్రారంభం



**పర్చూరు, ఫిబ్రవరి:01,(సీమకిరణం న్యూస్) :** పర్చూరు నియోజకవర్గ పరిధిలో ని యద్దనపూడి మండలం యనమదల గ్రామంలో సోమవారం రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విస్తృత పర్యటన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 10.30 గంటలకు యనమదల గ్రామంలో రూ.65 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 10.45 గంటలకు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే ఉదయం 11 గంటలకు రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రహదారికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ రహదారి ద్వారా గ్రామానికి మెరుగైన రవాణా సదుపాయాలు కలుగనున్నాయి. తదుపరి ఉదయం 11.30 గంటలకు యనమదల గ్రామంలో రూ.4.65 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించనున్నారు. ఈ సబ్‌స్టేషన్ ప్రారంభంతో పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా, నాణ్యంగా మారనుంది.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించే సభలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి అందజేయనున్నారు.

# కసుమూరు దర్గాలో లంగర్ ఖానా(అన్నదానం)



స్కిల్ డెవలప్మెంట్ సెంటర్



**వెంకటాచలం మండలం కసుమూరు గ్రామం 01 (సీమ కిరణం న్యూస్) :** ప్రారంభించిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, డాక్టర్ జెడ్ శివప్రసాద్ వక్ఫ్ బోర్డు సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు మొదట ఘనస్వాగతం పలికిన కసుమూరు వాసులు మంత్రి ఫరూక్ కామెంట్స్ భక్తులు ఎంత మంది వచ్చినా భోజనం అందించేలా లంగర్ ఖానా ప్రారంభించుకోవడం ఆనందదాయకం దేశ నలుమూలల నుంచి ఇక్కడకు భక్తులు వస్తుంటారు...అన్నదానం ఎంతో మంచి కార్యక్రమం యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించాం ఈ స్కిల్ డెవప్మెంట్ సెంటర్ల ఏర్పాటుకు వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ప్రత్యేక చొరవ చూపారు మహిళల ఆర్థికాభివృద్ధితోనే సాధికారత సాధ్యమని మొదటి నుంచి సీఎం చంద్రబాబు నాయుడు చెబుతుంటారు కసుమూరులో 1450 మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు కుట్టుమిషన్లు అందించబోతున్నారు ప్రతి ప్రముఖ దర్గా వద్ద ఈ కార్యక్రమాలు చేపట్టబోతున్నాం దర్గాల్లో వచ్చే ఆదాయాన్ని ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఖర్చు చేయాలని నిర్ణయించాం భక్తులు సమర్పించే కానుకలు దర్గాకు చెందడం లేదని 1985లో ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి.. జన్నత్ హుస్సేన్ తో కలిసి నేను ఇక్కడకు వచ్చాను మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సూచనల మేరకు మరోసారి కూడా ఇక్కడ సౌకర్యాల పరిశీలనకు వచ్చాను కసుమూరు దర్గాలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని అప్పట్లో వెంకయ్య నాయుడు 8 మంది కేంద్రమంత్రులను ఇక్కడకు తీసుకొచ్చారు ఇప్పుడు సోమిరెడ్డి, అజీజ్ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడానికి రావడం సంతోషంగా ఉంది నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నేను మంత్రివర్గ సహచరులం...అప్పటి నుంచే సోమిరెడ్డి నాకు స్నేహితులు...ఆయన సెంట్రల్ బ్యాంకు చైర్మన్ గా పనిచేసినప్పటి నుంచి మా స్నేహం కొనసాగుతోంది

**ఎమ్మెల్యే సోమిరెడ్డి కామెంట్స్**

అజీజ్ భాయ్ వక్ఫ్ బోర్డు చైర్మన్ అయిన తర్వాత మేం దర్గాను సందర్శించిన సమయంలో ఈ రెండు అంశాలను ప్రస్తావించారు మాట చెప్పిన ప్రకారం చేసి చూపించిన అజీజ్ భాయ్ కు ప్రత్యేక ధన్యవాదములు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో మహిళలకు కుట్టుశిక్షణతో పాటు మెషీన్లకు కూడా ఉచితంగా అందిస్తారు త్వరలో కంప్యూటర్, ఏఐ, డిజిటల్ శిక్షణ కార్యక్రమాలు కూడా ప్రారంభంకానున్నాయి కసుమూరులో ఇన్ని అవకాశాలు కల్పిస్తున్నందుకు స్థానిక ఎమ్మెల్యేగా చాలా సంతోషపడుతున్నాను మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో పాటు వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ కు మేం రుణపడివున్నాం మంచి కార్యక్రమాలు చేపట్టినందుకు మా ప్రాంత ప్రజలు కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు అన్నదాన కార్యక్రమం కోసం ఆరోగ్యకరమైన వాతావరణంలో వంట వండేలా చర్యలు చేపట్టారు త్వరలో కమ్యూనిటీ హాలు నిర్మాణం కూడా చేపడుతుండటం శుభపరిణామం సర్వేపల్లి నియోజకవర్గం తరఫున అందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నా.. ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ కామెంట్స్ కసుమూరు, ఏఎస్ పేటతో పాటు నెల్లూరు బారాషహీద్ దర్గాలు ఎంతో ప్రఖ్యాతిగాంచినవి.. గంధోత్సవాల సందర్భంగా ఈ మూడు దర్గాలకు లక్షలాదిగా భక్తులు తరలివస్తుంటారు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే పుణ్యక్షేత్రాలివి ఈ దర్గాల్లో వసతులు కల్పించడం బాధ్యతగా భావించి అవసరమైన చర్యలు చేపడుతున్నాం భక్తులు సమర్పించే కానుకలు తిరిగి భక్తులకు, పేదలకు ఉపయోగపడాలని సంకల్పించాం అందులో భాగంగా నిత్యన్నదానం ప్రారంభించాం..ఈ కార్యక్రమం శాశ్వతంగా కొనసాగుతుంది మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆలోచనల మేరకు,,,ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ముందుకెళుతున్నాం స్కిల్ డెవలప్మెంట్ ను కుట్టుశిక్షణతో ప్రారంభించినప్పటికీ రాబోయే రోజుల్లో విద్యావంతులతో పాటు నిరక్షరాస్యులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తాం విద్యావంతులకు కంప్యూటర్, ఏఐ, డిజిటల్ టెక్నాలజీ కోర్సులు, చదువుకోని వారికి కూడా సంప్రదాయ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తాం కసుమూరుతో పాటు ఏఎస్ పేట, నెల్లూరు బారాహషీద్ దర్గాలోనూ ఈ కార్యక్రమాలను ప్రారంభించబోతున్నాం..రాష్ట్ర వ్యాప్తంగా 17 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం పేద పిల్లలు చదువుకోవడం కోసం నెల్లూరులోని వక్ఫ్ బోర్డు స్థలంలో రూ.20 కోట్లతో ఇంటర్నేషనల్ స్కూలు నిర్మించబోతున్నాం...మంత్రి నారాయణ సీఎస్ఆర్ నిధులతో సహకరిస్తున్నారు పేదరికాన్ని విద్య, నైపుణ్యాలతో తరిమికొట్టాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నాం వక్ఫ్ బోర్డు ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుంది ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోంది

# గ్రామీణ విలేకరుల పునఃశ్చరణ తరగతులు విజయవంతం




నైతిక విలువలు కలిగి జర్నలిజంలో ముందుకు సాగాలి

కనబడని నాలుగో సింహమే జర్నలిస్ట్



**బాపట్ల, ఫిబ్రవరి:01,(సీమకిరణం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో బాపట్లలో నిర్వహిస్తున్న గ్రామీణ విలేకరుల శిక్షణా కార్యక్రమం బాపట్ల పట్టణ పరిధిలో ని కమ్మ కల్యాణ మండపం లో శనివారం, ఆదివారాలు రెండో రోజులు విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్, ఏపి యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు లు ముఖ్య అతిథిలుగా హాజరైయారు. రెండవ రోజు ఆదివారం విజయవంతం గా శిక్షణా తరగతులు ముగిశాయి.ఈ శిక్షణా తరగతులలో వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన మీడియా రంగంలో ని నిస్వార్థులు విలేకరుల కు వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యం గా సోషల్ మీడియా వినియోగం, ఫేక్ న్యూస్ నివారణ, వార్తల ధృవీకరణ, డిజిటల్ జర్నలిజం అంశాలపై నిపుణులు శిక్షణ ఇచ్చారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు మారుతున్న సాంకేతికతకు సంబందించిన ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మీద పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా పూర్తి గా వివరించారు.వక్తలు మాట్లాడుతూ ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు పాత్రికేయులకు ఎంతగానో ఉపయుక్తం గా ఉంటాయాని, ప్రతి ఒక్కరు నిబద్ధత విలువలు కలిగి పాత్రికేయ వృత్తి లో ముందుకు సాగితే జర్నలిజం విలువలు పెరుగుతాయని, సమాజం లో జర్నలిస్ట్ ల పాత్ర అత్యంత ప్రాముఖ్య మైనదని తెలిపారు.సీనియర్, జూనియర్, పీడీఫ్ పత్రికలు, యూట్యూబ్, పెద్ద పత్రిక, చిన్న పత్రిక, సాటిలైట్ ఛానెల్ అనే బేధం లేకుండా అందరు కలిసి కట్టుగా ముందుకు సాగుతు సమాజ హితానికి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ముందుకు సాగి జర్నలిజం విలువలు పెంచాలని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచిఈ శిక్షణా తరగతులకు సుమారు 200 మంది హాజరైయారు. హాజరైన పాత్రికేయులకు ప్రెస్ అకాడమీ ప్రశంసాపత్రం, బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, ఏపి యూడబ్ల్యూజే సంయుక్తంగా లలిత హాస్పిటల్స్ హెల్త్ కార్డ్ లు అందచేశారు. ఈ కార్యక్రమం లో ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు రాంబాబు, బీజేడబ్ల్యు అధ్యక్షులు బొద్దుకూరి ధనరాజ్,జిల్లా నలుమూలల వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు

# గొల్లపాలెం సమగ్రాభివృద్ధికి ఏలూరి నిరంతరం కృషి



ప్రణాళికాబద్ధంగా గ్రామాభివృద్ధే లక్ష్యం

రచ్చబండలో ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు, (ఇంకొల్లు):ఫిబ్రవరి:01,(సీమకిరణం న్యూస్ ) :** నియోజకవర్గం పరిధిలోని గొల్లపాలెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.గ్రామాభివృద్ధి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. రూ.36 లక్షలతో సీసీ రోడ్లకు, వివిధ అభివృద్ధి పనులకు ఏలూరి శంకుస్థాపన చేశారు. గొల్లపాలెం గ్రామంలో రూ.36 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే ఏలూరి శంకుస్థాపన చేశారు. గ్రామంలో అంతర్గత రహదారులు అధ్వాన్న స్థితిలో ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు.ప్రజల సమస్యలపై స్పందన రచ్చబండ కార్యక్రమంలో గ్రామస్తులు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిపై ఆయన వెంటనే స్పందించారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ఏలూరి పలువురిని పరామర్శించారు..ఈ సందర్భంగా గ్రామంలోని అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ఎమ్మెల్యే ఏలూరి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండటమే తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు,నాయుడు హనుమంతరావు, పాలేరు రామకృష్ణ, వసంత శ్రీనివాసరావు , సుబ్బారావు, చంద్రశేఖర్ ,రవిచంద్ర , వెంకటేశ్వర్లు ,మార్క్ ,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం







రాష్ట్రంలో 13 వేల పంచాయతీల్లో ప్రకృతి వ్యవసాయానికి శ్రీకారం

భూమి--రైతు అనుబంధం గొప్పది

గోపుత్ర రైతు సదస్సులో ఎమ్మెల్యే ఏలూరి

ప్రకృతి వ్యవసాయ ఆదర్శ రైతులకు అవార్డుల ప్రధానం

**పర్చూరు :, ఫిబ్రవరి:01,(సీమకిరణం న్యూస్) :** ప్రకృతి వ్యవసాయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 13 వేల పంచాయతీల్లో ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఆదివారం అద్దంకి నాంచారమ్మ కళ్యాణ మండపంలో గో ఆధారిత సహజ వ్యవసాయంపై నిర్వహించిన రైతు సదస్సులో ఎమ్మెల్యే ఏలూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో విశేష కృషి చేసిన 108 మంది ఆదర్శ రైతులకు పురస్కారాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.ప్రకృతి వ్యవసాయం భవిష్యత్‌కు భరోసా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా అవసరాల కోసం అధిక దిగుబడుల పేరుతో భూమిని దోపిడీ చేస్తున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. అధికంగా వినియోగిస్తున్న రసాయన ఎరువులు, పురుగు మందుల వల్ల భూమిలోని కర్బన సారం తగ్గి, భూసారం బలహీనపడుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితి భవిష్యత్తులో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యను ముందుగానే గుర్తించి ప్రకృతిని ప్రేమించే విధంగా వ్యవసాయం చేయాలనే ఆలోచనతో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చారని తెలిపారు. భూమిని కాపాడుతూ, మానవాళి ఆరోగ్యాన్ని పరిరక్షించే మార్గం ప్రకృతి వ్యవసాయం మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రకృతి వ్యవసాయానికి విజయకుమార్ పాత్ర కీలకం మాజీ ఐఏఎస్ అధికారి విజయకుమార్ ప్రకృతి వ్యవసాయాన్ని మొదటగా నమ్మి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో తొలి అడుగు, చివరి అడుగు వేసిన వ్యక్తి విజయకుమార్ అని ప్రశంసించారు. ఆయన సూచనలతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రణాళికబద్ధంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు.

**భూమికి -- రైతుకు విడదీయరాని బంధం**

భూమికి రైతుకు ఎనలేని అనుబంధం ఉందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మానవుడు తొలుత ప్రకృతిని ప్రేమించి, కుటుంబ పోషణ కోసం వ్యవసాయాన్ని ఆరంభించాడని, ఈ క్రమంలో గోవును ప్రధాన సాధనంగా వాడుకున్నాడని వివరించారు. అదే సంప్రదాయాన్ని తిరిగి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదర్శ రైతులకు ప్రత్యేక అభినందనలు.ప్రకృతి వ్యవసాయం చేస్తూ లాభనష్టాలను పక్కనపెట్టి ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్న రైతులు ఆదర్శమని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. నాచురల్ ఫార్మింగ్ చేస్తూ సమాజానికి సేవ చేస్తున్న ప్రతి రైతుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ అభివృద్ధికి తాను కూడా ఒక భాగస్వామిగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయం మాత్రమే మానవాళిని కాపాడుతుంది ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ విజయకుమార్ మాట్లాడుతూ వ్యవసాయం ప్రమాదకర స్థాయికి చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు. హద్దులు దాటి చేసిన వ్యవసాయం భూమిని దెబ్బతీసిందని, ఇకనైనా మానవాళిని కాపాడాలంటే ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాల్సిందేనని పిలుపునిచ్చారు.

**స్టాళ్ల పరిశీలన...**

సదస్సుకు ముందుగా ఎమ్మెల్యే ఏలూరి ర్యాజచీఫ్ (ప్రకృతి వ్యవసాయం) వారు ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించి సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారు ప్రతిపాదించిన తొమ్మిది సార్వత్రిక సూత్రాలను పరిశీలించారు. అలాగే హెర్బల్ స్టాల్‌ను సందర్శించి అక్కడి ఉత్పత్తులపై ఎమ్మెల్యే ఏలూరి ఆసక్తి కనబరిచారు.

# వెల్దుర్తి మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

ప్రజలు, గ్రామ పెద్దలు అందరూ నన్ను ఆశీర్వదించండి

ఎన్ఆర్ఐ లతో కలిసి వెల్దుర్తి మండలాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తా

నవ యువ నాయకుడు ఈ ఎల్ అనిల్ కుమార్ గౌడ్

నవ యువ నాయకుడు ఈ ఎల్ అనిల్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రవేశం



**వెల్దుర్తి, జనవరి 01,(సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం స్థానికంగా ఆదివారం రోజు మీడియా మరియు పత్రిక సమావేశం నందు యువ నాయకుడు రాజకీయ ప్రవేశం చేస్తూ ఈ.యల్. అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆలోచించి నాకు అవకాశం ఇవ్వాలని కోరుతూ మండలాన్ని అభివృద్ధి వైపు కొనసాగిస్తానని మరియు ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా నిస్వార్థంగా పనులు నిర్వహించి అభివృద్ధి వైపే మా యొక్క విజ్ఞానాన్ని ఉపయోగించి ఆధునికంగా ప్రస్తుత పరిస్థితులను అధిగమిస్తూ ప్రజల యొక్క నిత్యవసరాలను తెలుసుకొని మురికి కాలువలు మరియు సిసి రోడ్లు పార్కులు నీటి కొళాయిలు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా నిర్విఘ్నంగా పనులు చేసి మండలాన్ని పురోభివృద్ధి వైపు తీసుకెళ్తానని ప్రతిజ్ఞ చేశాడు. కనుక ప్రజలందరూ మరియు గ్రామ పెద్దలు అందరూ నన్ను ఆశీర్వదించి నాకు అవకాశం ఇవ్వగలరని తెలిపారు. నేను ఈ రాజకీయాలలోకి ఎటువంటి లాభాపేక్షంగానూ ఆశించకుండా గ్రామం యొక్క అభిమానంతో మిగతా ఎన్ఆర్ఐ లతో కలిసి మండలాన్ని అభివృద్ధి వైపు కొనసాగించగలనని తెలిపారు. నేను మరియు మా కుటుంబ సభ్యులు పలు దేశాలలో విధి నిర్వహణలో నిర్వహించి మండలం అభిమానంతో ఎటువంటి స్వార్థం లేకుండా పనులు నిర్విఘ్నంగా నిర్వహిస్తానని అందుకు అందరు సహకరించగలరని మనసారా కోరుకుంటున్నాను అని ఈ ఎల్ అనిల్ కుమార్ గౌడ్ తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు గ్రామాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం







జిల్లా పరిషత్ హైస్కూల్లో అదనపు తరగతి గదులు ప్రారంభం

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల, జెండా ఆవిష్కరణ

బోడవాడ మందగుంట చరిత్ర పుస్తకావిష్కరణ

కూటమి ప్రభుత్వం చంద్రబాబు సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి

**పర్చూరు, ఫిబ్రవరి:01,(సీమకిరణం న్యూస్) :** గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశేష కృషి చేస్తున్నారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం పర్చూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్చూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం భవిత స్కూలుకు శంకుస్థాపన చేశారు. పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రిక్షాలను అందజేశారు. బోడవాడలో జరిగిన కార్యక్రమంలో బోడవాడ మందగుంట చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ యువత భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యాచరణ సాగిస్తున్నారని ప్రశంసించారు.దాతల సహకారంతో పాఠశాలలో అదనపు గదుల నిర్మించుకోవడం శుభ పరిణామం అన్నారు. “చిన్న పాఠశాలగా ప్రారంభమైన పర్చూరు జెడ్పీ హైస్కూల్ అనేకమంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించింది. ఇది గ్రామానికి గర్వకారణం” అని పేర్కొన్నారు. పాఠశాలలో బెంచీలు లేని కారణంగా విద్యార్థులు కింద కూర్చొని చదువుకుంటున్నారని తన దృష్టికి వచ్చిందని, వీలైనంత త్వరగా అవసరమైన ఫర్నిచర్ అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన అందరికీ, విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పర్చూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన ఎమ్మెల్యే ఏలూరి ఈ సందర్భంగా మాట్లాడారు.భవిత స్కూలుకు శంకుస్థాపన.... పర్చూరు మండలం కేంద్రంలో భవిత ప్రత్యేక పాఠశాల భవన నిర్మాణానికి రూ.33.50 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే ఏలూరి శంకుస్థాపన చేశారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.తొలుత పర్చూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పర్చూరును అభివృద్ధి పథం పర్చూరు ఒక విలక్షణమైన గ్రామమని, గ్రామ రూపురేఖలు మార్చేందుకు వంద శాతం కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పర్చూరులో వంద పడకల ఆసుపత్రి నిర్మించి స్థానికుల వైద్య అవసరాలు తీర్చుతామని తెలిపారు.గుంటూరు ఛానల్ పూర్తయితే తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని, గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. పారిశుద్ధ్యంపై ప్రజలు అవగాహనతో వ్యవహరించి డ్రైనేజీ సమస్యలు రాకుండా చూడాలని కోరారు.తల్లికి వందనం ఆర్థిక భరోసాగా తల్లికి వందనం’ పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ తల్లికి వందనం పథకం అమలు చేసి, ఒక్కో విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఆకట్టుకున్న విద్యార్థిని ప్రసంగం...ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి విద్యార్థిని షేక్ ఆర్షియా చేసిన ఇంగ్లీష్ ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుల సేవలను ఆమె ఇంగ్లీష్‌లో వివరించింది.స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్రలో ..స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పల్లెల పరిశుభ్రత మనందరి బాధ్యత అంటూ నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.పారిశుద్ధ్య కార్మికులకు ట్రై రిక్షా బండ్లను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. రూ.13 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.బోడవాడలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద 19 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.13 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. పేదల ఆరోగ్య భద్రతకు సీఎం సహాయ నిధి వరంగా మారిందని అన్నారు. బోడవాడలో అభివృద్ధి పనులు...బోడవాడ గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రోడ్డుకు శంకుస్థాపన కూడా చేశారు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేశారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కు ఘన స్వాగతం పలికారు. గ్రామ చరిత్రకు సజీవ సాక్ష్యంగా చరిత్రకు సజీవ సాక్ష్యాలైన పుస్తకాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలని ఎమ్మెల్యే అన్నారు.బోడవాడ మండలం మందగుంట గ్రామ చరిత్రను వివరించే పుస్తకాన్ని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత కాకుల సుబ్బారావు, ముఖ్య అతిథులు మాజీ రెవెన్యూ అధికారి, మేక రవీంద్రబాబు, గంట శ్రీనివాసరావు, మేక రవీంద్రబాబు, కూనంనేని బాపూజీ, సత్యనారాయణ, కోట రవి చంద్, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజు వెంకట్రావు షేక్ శంషుద్దీన్, కోడూరు శేష బ్రహ్మాచారి, సాంబశివరావు, శివనాగేశ్వరరావు, శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 02న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

సమాచారానికి ‘మీ కోసం’ కాల్ సెంటర్ 1100 వినియోగించుకోవాలి


జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 01 (సీమకిరణం న్యూస్) :** ఫిబ్రవరి 02వ తేదీ సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను ప్రత్యక్షంగా సమర్పించడమే కాకుండా, ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అర్జీల పరిష్కార స్థితిని తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా ‘మీ కోసం’ కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌తో పాటు జిల్లాలోని అన్ని మండల, డివిజన్ కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, అర్జీదారులు ముందుగా తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లోని సంబంధిత అధికారులకు అర్జీలు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను మాత్రమే జిల్లా కేంద్రంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈ ఐదు నగరాలు ప్రపంచంలోనే సంపన్నమైనవి.. అన్ని సౌకర్యాలకు నెలవు..









ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిధ్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా..

**న్యూయార్క్ నగరం,** యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.

**టోక్యో, జపాన్:** టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది.

**శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా**

సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది.

**లండన్,** లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు.

**సింగపూర్:** సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు.

# మజ్జిగలో చిటికెడు ఇంగువ కలిపి తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?



మజ్జిగతో కలిగే లాభాలేంటో దాదాపు ప్రతి ఒక్కరికీ తెలిసిందే, అయితే, మజ్జిగని నేరుగా తాగే బదులు ఓ పదార్థం కలిపి తాగితే బోలెడన్నీ లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంగువ శరీరంలో ఎసిడిటీని తగ్గిస్తుంది. ఇంగువ ఇమ్యూనిటీని బలపరుస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే ఇంగువ తాగితే చాలా మంచిది. ఇంగువలో రోగ నిరోధకత, యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఎక్కువ. ఇంగువతో బీపి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగ్గా మారుతుంది. రక్తం గడ్డకట్టడం లాంటి సమస్యలు ఉండవు. దీని వల్ల స్ట్రోక్, గుండె సమస్యలు, ప్రమాదకర సమస్యలు రావు. ఇంకా మరెన్నో లాభాలు ఉన్నాయని అవన్నీ తెలియాలంటే.. పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే... మజ్జిగలో ఇంగువ కలుపుకుని తాగితే జీర్ణక్రియకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. మజ్జిగలో కొద్దిగా ఇంగువ కలుపుకుని తాగితే గ్యాస్, ఉబ్బరం, ఎసిడిటీ సమస్యలు తగ్గుతాయి. పరగడుపున మజ్జిగ తాగితే చాలా మంచిది. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇంగువ కలిపితే మరింత ఉపయోగం. ఇంగువ కలిపి తాగితే చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించే ఉపయోగపడుతుంది. గ్లాసు మజ్జిగలో 50-80 కేలరీలు ఉంటాయి. నెమ్మదిగా కరగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్టుంటుంది. మజ్జిగలో ప్రో బయోటిక్స్ పెద్దమొత్తంలో ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. బరువు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది. మజ్జిగలో జీర్ణవ్యవస్థ మెరుగుపర్చే ప్రో బయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇంగువ జీర్ణశక్తికి సంబంధించిన సమస్యలకు మందుగా పని చేస్తుంది. భోజనం చేసిన తరువాత చిటికెడు ఇంగువ, చిటికెడు ఉప్పును మజ్జిగలో కలిపి తీసుకుంటే పొట్టలో గ్యాస్ సమస్య గ్గుతుంది. దీనివల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. మజ్జిగలోని లాక్టోస్ కొంతమందికి అలర్జీలు, జీర్ణ సమస్యలకి కారణమవుతుంది. దీని వల్ల కొంతమందికి కడుపునొప్పి, విరోచనాలు, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. కడుపు నొప్పి, విరోచనాలను తగ్గించడానికి కొద్దిగా ఇంగువ కలిపి తీసుకుంటే మంచిది. మెరుగైన జీర్ణక్రియతో పాటు ఆరోగ్యం బాగుంటుంది.

మ్మిరి కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలుంటే దీర్ఘకాలిక వ్యాధుల మందులు తీస్నుకునేవాళ్లు మజ్జిగ ఇంగువ తాగకూడదు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO.27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830,8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com